# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం 9 నవంబర్ 2023 పేజీలు : 6


## 2024లో వైసీపీ అరాచక పాలను శాశ్వత విముక్తి



వివరాలు 3 లో





### సేవ ద్వారా ... అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న...

# ప్రగతి సేవా సంస్థ

- సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రగతి సేవా సంస్థ
- సేవలో మేటి -ప్రగతి సేవా సంస్థ మేటి
- సంస్థ అధినేత కడివేటి చంద్రశేఖర్ సేవలు అనన్య సామాన్యం..!
- ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ సంస్థ ద్వారా చేయూతనందిస్తున్న చంద్రశేఖర్ !
- ఆపదలో సేవ సంస్థ ప్రజలకు ఎన్ను దన్నుగా
- ప్రజాసేవకు అవార్డులెన్నో
- వేలాది మందికి సాయం
- మదర్ థెరిసా, లైన్స్ క్లబ్ స్ఫూర్తితో ... సేవలో ముందుకు..

2

ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్



సాటి మనిషికి సాయం చేయాలంటే ఎన్నో విధాలుగా ఆలోచించే మనం ప్రగతి సేవ సంస్థ సేవలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుంది. ఇలా సేవలు చేసే వాళ్ళు నూటికో, కోటికో ఒక్కరో , మాత్రమే ఉంటారు. అలాంటి వారిలో ప్రగతి సేవా సంస్థ అనడంలో అతిశయోక్తి లేదు. ఆ సంస్థ అధినేత కడివేటి చంద్రశేఖర్ తన వద్దకు సాయం కోరి వచ్చిన వారికి చేయూత అందించడమే కాకుండా, వారి కష్టాల్లో కూడా పాలుపంచుకొని పెద్ద మనసు చాటుతున్నారు. తమ ప్రగతి సేవా సంస్థ ద్వారా సంస్థ ద్వారా చంద్రశేఖర్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, అధికారుల, అనధికారుల, రాజకీయ నాయకుల ప్రశంసలు పొందారు సమాజంలో ఆర్థిక అసమానతలు రుగ్మతులను రూపుమాపేందుకు ప్రగతి సేవా సంస్థ ఆపదలో ఉన్నవారికి తాను ఉన్నానంటూ లక్షల రూపాయలతో వారి అభివృద్ధికి ఖర్చు చేస్తూ దాతల సహకారంతో కూడా కొంత నగదును వస్తువుల రూపంలో స్వచ్ఛందంగా వారి వద్ద నుంచి తీసుకొని పేదల అభివృద్ధికి తన వంతు సాయంగా అందజేస్తున్నారు.

తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్ )





ప్రజాప్రశ్న గురువారం 9 నవంబర్ 2023

# సేవ ద్వారా అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రగతి సేవా సంస్థ



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** సమాజంలో ఒక్క పూట తిండికి నోచుకోక అర్ధ ఆకలితో అలమటిస్తున్న పేదలను అక్కున చేర్చుకుని వారికి అవసరమైన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించి ఒక తండ్రిగా ట్రస్ట్ సేవా సంస్థ ఆదుకొని పేదల మొహంలో చిరునవ్వులు చిందిస్తున్న ప్రగతి సేవా సంస్థ సేవలు అద్వితం. గ్రామాల్లో కొడుకుల నుంచి తల్లిదండ్రులను చివాట్లు పెట్టిన కొడుకులను చూసాం, చదువుకోవాలన్న తపనను పిల్లల ఆశలను చిదిమేస్తున్న తల్లిదండ్రులు కొందరు ఉన్నారని . వైద్యం అందకమంచాన పడ్డ రోగులు ఉన్నారని. వారి జీవితాలను కళ్లారా చూసి వారి ఆర్తనాధాలను విని. వారికోసం ఏదో సేవ చేయాలని తలంపుతో ప్రగతి సేవా సంస్థను ఏర్పాటు చేసి. నాలుగేళ్లుగా నిర్విరామ కృషి చేస్తూ సేవలు అందిస్తున్నారు. లైన్స్ క్లబ్ మెంబర్ గా ఉండి ఆ స్ఫూర్తితో మదర్ థెరీసా ఆశయంతో పేదలకు సహాయం పడాలని జీవితంలో ఎన్ని అడ్డంకులైన ఎదిరించి పేదలను ఆదుకోవాలని సంకల్పంతో ముందుకు సాగుతూ . మిత్రుల సహకారంతో, కరుణామూర్తులు దాతలు దయతో పేదలకు సేవలు చేయడంలో ప్రగతి సేవా సంస్థ అగ్ర ప్రధాననిలిచిందని వేలాదిమంది ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ప్రగతి సేవా సంస్థ పదిమందితో మొదలై ఈనాడు దాదాపు 18 వేలకు మందికి పైగా సేవలు అందిస్తున్నారంటే ట్రస్ట్ నిర్వాహకుల నిబద్ధత నీతి నిజాయితీ ప్రజలకు సేవ చేయాలనే అంకిత భావం కొందరికే అనువర్తిస్తుందని శ్రమతో కూడిన ట్రస్ట్ నిర్వహణ ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ మదర్ థెరీసా స్ఫూర్తితో, లైన్స్ క్లబ్ స్ఫూర్తితో దాతల సహకారంతో ట్రస్ట్ సేవలను రెండు జిల్లాల నలుమూలలు వ్యాపింపజేసి రాష్ట్రస్థాయిలో శభాష్ కడివేటి. చంద్రశేఖర్ అంటూ పలువురు నుంచి కి తాబు అందుకుంటున్నారు.సాటి మనిషికి సాయం చేయాలంటే ఎన్నో విధాలుగా ఆలోచించే మనం ప్రగతి సేవ సంస్థ సేవలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుంది. ఇలా సేవలు చేసే వాళ్ళ నూటికో, కోటికో ఒక్కరో , మాత్రమే ఉంటారు. అలాంటి వారిలో ప్రగతి సేవా సంస్థ అనడంలో అతిశయోక్తి లేదు. ఆ సంస్థ అధినేత కడివేటి చంద్రశేఖర్ తన వద్దకు సాయం కోరి వచ్చిన వారికి చేయూత అందించడమే కాకుండా, వారి కష్టాల్లో కూడా పాలుపంచుకొని పెద్ద మనసు చాటుతున్నారు. తమ ప్రగతి సేవా సంస్థ ద్వారా సంస్థ ద్వారా చంద్రశేఖర్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, అధికారుల, అనధికారుల, రాజకీయ నాయకుల ప్రశంసలు పొందారు.కష్టం వచ్చి చంద్రశేఖర్ ప్రగతి సేవ సంస్థ ఇంటి తలుపు తడితే చాలు, తమ సంస్థ ద్వారా పెద్ద మనసు చాటి వారికి చేయూత అందించడంలో సిద్ధహస్తులు. అంతేగాక తిరుపతి,నెల్లూరు,గూడూరు, ఓజిలి, సైదాపురం ఉమ్మడి నెల్లూరు జిల్లా తిరుపతి నలుమూలల నుంచి ఫుట్ పాత్ లపై, బస్టాండు , రైల్వే స్టేషన్లలో చలికి వణుకుతున్న, వికలాంగులకు , వృద్దులకు దుప్పట్లు దాతల సహాయంతోతీసుకొని స్వయంగా తానే కప్పడం అభినందించదగ్గ విషయం. వృద్ధులు వికలాంగుల దశ ,దిశ మార్చడానికి తమ సంస్థ ద్వారా నిరంతరం కృషి చేసే అపర భగీరధుడు కడివేటి. చంద్రశేఖర్. అంతేగాక మండే ఎండల్లో పలు కూడళ్ళలో , చల్లని మినరల్ వాటర్, మజ్జిగ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వర్షాకాలం, శీతాకాలం , చిరు వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇటీవల స్వెటర్లు ,దుప్పట్లు,గొడుగులు, పంపిణీ చేయడం పేదలకు సాయం చేయడం వీరి సంస్థ ద్వారా సేవలను తిరుపతి నెల్లూరు జిల్లాలాజిల్లావ్యాప్తంగా విస్తృతపరచడం అభినందించదగ్గ విషయం. వికలాంగులకు, వృద్ధులకు చేయూతనందించే ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ %ా%!క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామాగ్రి అందించడంలో కూడా చంద్రశేఖర్ ది అందవేసిన చేయి. నా ఉన్నతికి కారణం నా తల్లిదండ్రులేనని , సాయం చేసే నైజం తనకు చిన్ననాటి నుండి అలవర్చారని అన్నారు. ముఖ్యంగా తన తల్లిదండ్రులు,చిన్ననాటి నుండి క్రమశిక్షణగా పెంచడం వల్ల తాను ఈ స్థితిలో ఉన్నానని అన్నారు. తమ ప్రగతి సేవా సంస్థ సంస్థ స్థాపించి 4సంవత్సరాలు పైగా అవుతోందని, ఎందరో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకొని, వారు కూడా సేవా రంగంలో ముందడుగులు వేస్తున్నారని అన్నారు. పేదలకు అనాధలకు, అన్నార్తులకు సేవ చేయడమే తన స్ఫూర్తి మదర్ థెరీసా, లైన్స్ క్లబ్,తండ్రి నుండి నేర్చుకున్న మొదటి లక్షణం అని అన్నారు. ప్రేమ ,సహనం, త్యాగం ప్రార్ధన, క్షమ, ఆదరణ, కరుణ, ప్రతి ఒక్కరిలోనూ పెంపొందించుకుంటే సమ సమాజాన్ని స్థాపించవచ్చని అన్నారు.భవిష్యత్తులో తమ ప్రగతి సేవా సంస్థ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నదే తన లక్ష్యమని చంద్రశేఖర్ అన్నారు. నీవు ఏ పరిస్థితుల్లో ఉన్న చేయదలచిన పని చేసినప్పుడు నీ కర్తవ్యం నెరవేరుతుంది జరగవలసిన పనులు అదే జరుగుతాయి. ప్రగతి సేవా సంస్థ వ్యవస్థాపకుడు కడివేటి చంద్రశేఖర్ తో ముఖాముఖి.అనాధలు వృద్ధులు పేదలకు విద్యార్థులకు అండగా వారు ఎదుర్కొంటున్న ఆర్థిక విద్య వైద్య సహాయ సహకారాలు అందిస్తూ 2019లో ప్రగతి సేవా సంస్థ న్యూ ఏర్పాటు చేసి నాటి నుండి నేటి వరకు దాదాపు 18 వేల మందికి పైగా ప్రగతి సేవ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, తన మిత్రులతో కలిసి మదర్ థెరీసా, లైన్స్ క్లబ్ స్ఫూర్తితో ప్రగతి సేవ సంస్థ ను ఏర్పాటు చేసి తన సంపాదనలో కొంత పేదరిక నిర్మూలనకు తన వంతు సాయంగా అందిస్తూ ఆపదలో తాను ఉన్నానంటూ పేదలకు భరోసానిస్తూ ప్రగతి సేవా సంస్థ ద్వారా సేవలను ఉమ్మడి జిల్లాలు నెల్లూరు తిరుపతి వ్యాప్తంగా ఇనుమడింప చేశారు. పేదరికంలో ఉన్న వృద్ధులను చేరదీసి వారికి భోజన వసతి, దుప్పట్లు, పంపిణీ చేస్తూ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఫీజులు బట్టలు యువతకు విద్యార్థిని విద్యార్థులకు కావలసిన విద్యసామాగ్రిని దాతల సహాయం ద్వారా సేకరించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరువ చేయడంలో ప్రోత్సాహాన్ని ఇచ్చారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు దుప్పట్లు వారికి ఆశ్రమాన్ని కల్పించి పేదల పాలిటి పెన్నిధిగా పేరుంది కలెక్టర్, గవర్నర్ ముఖ్యమంత్రి స్థాయి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు రుగ్మతులను రూపుమాపేందుకు ప్రగతి సేవా సంస్థ ఆపదలో ఉన్నవారికి తాను ఉన్నానంటూ లక్షల రూపాయలతో వారి అభివృద్ధికి ఖర్చు చేస్తూ దాతల సహకారంతో కూడా కొంత నగదును వస్తువుల రూపంలో స్వచ్ఛందంగా వారి వద్ద నుంచి తీసుకొని పేదల అభివృద్ధికి తన వంతు సాయంగా అందజేస్తున్నారు. సమాజంలో ఒక్క పూట తిండికి నోచుకోక అర్ధ ఆకలితో అలమటిస్తున్న పేదలను అక్కున చేర్చుకుని వారికి అవసరమైన స్వచ్ఛమైన ఆహారాన్ని అందించి ఒక తండ్రిగా ట్రస్ట్ సేవా సంస్థ ఆదుకొని పేదల మొహంలో చిరునవ్వులు చిందిస్తున్న ప్రగతి సేవా సంస్థ సేవలు అద్వితం. గ్రామాల్లో కొడుకుల నుంచి తల్లిదండ్రులను చివాట్లు పెట్టిన కొడుకులను చూసాం, చదువుకోవాలన్న తపనను పిల్లల ఆశలను చిదిమేస్తున్న తల్లిదండ్రులు కొందరు ఉన్నారని . వైద్యం అందకమంచాన పడ్డ రోగులు ఉన్నారని.

వారి జీవితాలను కళ్లారా చూసి వారి ఆర్తనాధాలను విని. వారికోసం ఏదో సేవ చేయాలని తలంపుతో ప్రగతి సేవా సంస్థను ఏర్పాటు చేసి. నాలుగేళ్లుగా నిర్విరామ కృషి చేస్తూ సేవలు అందిస్తున్నారు. లైన్స్ క్లబ్ మెంబర్ గా ఉండి ఆ స్ఫూర్తితో మదర్ థెరీసా ఆశయంతో పేదలకు సహాయం పడాలని జీవితంలో ఎన్ని అడ్డంకులైన ఎదిరించి పేదలను ఆదుకోవాలని సంకల్పంతో ముందుకు సాగుతూ . మిత్రుల సహకారంతో, కరుణామూర్తులు దాతలు దయతో పేదలకు సేవలు చేయడంలో ప్రగతి సేవా సంస్థ అగ్ర ప్రధాననిలిచిందని వేలాదిమంది ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు. ప్రగతి సేవా సంస్థ పదిమందితో మొదలై ఈనాడు దాదాపు 18 వేలకు మందికి పైగా సేవలు అందిస్తున్నారంటే ట్రస్ట్ నిర్వాహకుల నిబద్ధత నీతి నిజాయితీ ప్రజలకు సేవ చేయాలనే అంకిత భావం కొందరికే అనువర్తిస్తుందని శ్రమతో కూడిన ట్రస్ట్ నిర్వహణ ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ మదర్ థెరీసా స్ఫూర్తితో, లైన్స్ క్లబ్ స్ఫూర్తితో దాతల సహకారంతో ట్రస్ట్ సేవలను రెండు జిల్లాల నలుమూలలు వ్యాపింపజేసి రాష్ట్రస్థాయిలో శభాష్ కడివేటి. చంద్రశేఖర్ అంటూ పలువురు నుంచి కి తాబు అందుకుంటున్నారు.









ప్రజాప్రశ్న
గురువారం 9 నవంబర్ 2023





# వీర రాఘవయ్య మృతి వైసిపికి తీరని లోటు

▶▶ గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని ఓజిలి మండల పరిధిలోని పెదపరియ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పంది వీరరాఘవయ్య మృతి పార్టీకి తీరని లోటని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం పెదపరియ గ్రామంలో మృతి చెందిన వీర రాఘవయ్య నివాసానికి చేరుకొని వీర రాఘవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర రాఘవయ్య రాజకీయంగా తనకు చాలా సన్నిహితంగా ఉంటూ తన రాజకీయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వీర రాఘవయ్య మృతి చెందడం తనకు ఎంతో బాధాకరంగా ఉందన్నారు.ఎమ్మెల్యే వెంట గ్రామ మాజీ సర్పంచ్ వైసిపి నాయుకులు బటికాల కృష్ణయ్య,సర్పంచ్ పోలయ్య,వైసిపి నాయుకులున్నారు.

# కార్తీకమాసం సందర్భంగా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని స్వామి వారికి కోటి బిల్వర్చన అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించడానికి నిర్ణయించినట్లు శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం ఈవో కేవీ సాగర్ బాబు తెలిపారు. కార్తీకమాస ఉత్సవాల నిర్వహణపై ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు, వేద పండితులతో సమావేశం జరిపారు.

# 2024లో వైసీపీ అరాచక పాలనకు శాశ్వత విముక్తి






▶▶ టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్టం బాగుపడుతుంది

▶▶ మాజీ మంత్రి పొంగూరు నారాయణ

▶▶ నెల్లూరు నగరం 44 డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 44వ డివిజన్ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ముందుగా...వారికి డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు డివిజన్ లో పర్యటిస్తూ.. టీడీపీ మేనిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకి వైసీపీ అరాచకాలను, వైఫల్యాలను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎక్కడ చూసినా నేను చేసిన అభివృద్ధి చూసి ప్రజలు ఈసారి మీరు గెలుస్తారు అని ముక్తకంఠంతో చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ఆంధ్ర రాష్టం బాగుపడుతుందని తెలిపారు. ప్రజలు జబ్బులతో బాధపడుతుంటే వైసీపీ లెక్క చేయకపోవడం దుర్మార్గమన్నారు. 2024లో తెలుగుదేశం అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని...ఇక వైసిపి అరాచక పాలన నుండి ప్రజలకి శాశ్వత విముక్తి కలుగుతుందని జోష్యం చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ... నారాయణకి ప్రజల నుంచి స్పందన ఎలా వస్తుందో కళ్ళు తెరచి చూడు ఎమ్మెల్యే అనిల్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సారి నారాయణ 50 వేల భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని తేల్చి చెప్పారు. ఇక వైసిపి ఎమ్మెల్యే అనిల్ మహారాష్ట్రకు వెళ్లిపోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మోహిద్దీన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరరావు,డివిజన్ ఇంచార్జ్ హరి కృష్ణ, ఏడుకొండలు, మహేందర్ రెడ్డి, షేక్ జహీర్,కువ్వరపు బాలాజీ, మీదురి ప్రశాంత్,బ్రహ్మం గుప్త.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పాదర్తి హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాదర్తి హరినాథ్ రెడ్డికి శాలువా కప్పి,పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నాయుడుపేట ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, టిఎంఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,వైసిపి నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి,షేక్ ఖాదర్ భాష, నాయుడుపేట పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గందవల్లి సిద్దయ్య, ప్రసాద్,పలువురు వైసిపి నాయకులు హరినాథ్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# చదరంగం పోటీల్లో విన్నర్ గా రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థి



**ప్రత్యేక ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణానికి చెందిన అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఐకానిక్ పీస్ జాతీయస్థాయి అవార్డు గ్రహీత తాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీల్లో గూడూరు రవీంద్ర భారతి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఎం.కార్తీక్ అనే విద్యార్థి మొదటి స్థానం సాధించి విన్నర్ గా నిలిచారు. విజేతగా నిలిచిన విద్యార్థికి నిర్వాహకుల చేతుల మీదుగా మెమెంటో తో పాటు ప్రోత్సాహక బహుమతి ని అందజేశారు. పట్టణ అసోసియేషన్ నిర్వాహకులు నరేంద్రనాథ్ చౌదరి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో పట్టణంలోని 18 పాఠశాలకు చెందిన 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ చదరంగం పోటీల్లో రవీంద్ర భారతి స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి కార్తీక్ విన్నర్ గా నిలిచారు. విన్నర్ గా నిలిచిన కార్తీక్ నీ బుధవారం రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపాల్ శ్రావణి,ఉపాధ్యాయులు అభినందించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి పట్టణంలోని అన్ని పాఠశాల విద్యార్థులతో పోటీ పడి విన్నర్ గా నిలవడం మా విద్యా సంస్థలకు ఎంతో గర్వకారణంగా ఉందని భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి పాఠశాల కీర్తిని ఉన్నత స్థాయిలో నిలపాలని కోరారు.

ప్రజాప్రశ్న గురువారం 9 నవంబర్ 2023

# గూడూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం





- కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలి
- విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఆపాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ బుధవారం నిర్వహించిన గూడూరు నియోజకవర్గ విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి శశి కుమార్, టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు లల్లూ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎక్కడా కూడా ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తానని అనేక హామీలు ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా ఈ రాష్ట్రంలో లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ఉపాధి కల్పిస్తూ వాళ్ల కుటుంబాలు పోషణకు ఆసరాగా నిలుస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కుమ్మక్కై ప్రైవేటీకరణ చేయాలని చూడడం చాలా దారుణమని మండిపడ్డారు. అయ్యా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా ఉందన్నారు అంతేకాకుండా ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమలను కార్పొరేట్ వ్యక్తులకు తాకట్టుపెట్టే యోచనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయని తెలిపారు. మరోవైపు విభజన చట్టంలో హామీలు, రాయలసీమలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని ఇప్పటికే అనేకసార్లు శంకుస్థాపనలు చేశారే తప్ప ఆచరణలో ప్రారంభించి పూర్తి చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ జిల్లాలో డిగ్రీలు, పీజీలు పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిరుద్యోగులను ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే రాయలసీమలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విశాఖపట్నంలో దాదాపు వెయ్యి రోజుల నుంచి వామపక్ష విద్యార్థి యువజన కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా బంద్ కు గూడూరు పట్టణంలో కార్పొరేట్, ప్రైవేట్,. ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యాలు సంపూర్ణంగా మద్దతు తెలిపి బంద్ కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయిలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హేమంత్, ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ గూడూరు నగర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## దీర్ఘ సుమంగళీభవ

- నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నారాయణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** నెల్లూరు కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన వివాహ మహోత్సవానికి మాజీమంత్రి పొంగూరు నారాయణహాజరయ్యారు. నూతన వధూవరులైన జ్ఞానేశ్వరి - వెంకటేశ్వర్లు దంపతుల వివాహాన్ని వీక్షించారు. అనంతరం నారాయణతో నూతన వధూవరులు ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను మాజీ మంత్రి పొంగూరు నారాయణమనసారా దీర్ఘసుమంగళీభవ అంటూ దీవించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు ,కప్పిర రేవతి, గణేష్ కుమార్ ..టిడిపి శ్రేణులు ఉన్నారు

# నెల్లూరు జిల్లాలో కరువు మండలాలు ప్రకటించాలి




- ప్రజల్లోకి జగనన్న నినాదం..!
- రేపటి నుంచే 'వై ఏపీ నీడ్స్ జగన్'
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా
- ప్రతి ఇంటికి శ్రేణుల ద్వారా అభివృద్ధి, సంక్షేమం
- ఇక వైసీపీ నేతల హడావుడి షురూ..!

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైసీపీ ముందుకెళ్తోంది. గతంలో రావాలి జగన్.. కావాలి జగన్ అనే క్యాంపెయిన్ నిర్వహించి సక్సెస్ కావడంతో అధికారం చేపట్టింది. తాజాగా, ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా గురువారం నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ప్రారం భం కానుంది. కాగా, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం-పార్టీ కలిసి ముందుకు తీసుకెళ్లనున్నాయి. అయితే ఇప్పటికే గడప గడపకు ప్రభుత్వం, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలతో ప్రజలకు ఉచితంగా సేవలు అందించగా.. జగనన్న ఆరోగ్య సురక్ష, సామాజిక సాధికా రయాత్రలతో రోజూ మూడు నియోజకవర్గాల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నారు.

### ప్రజల సంక్షేమమే లక్ష్యంగా..

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి ఏం మేలు జరిగిందనే విషయాన్ని తెలియజేయనున్నారు. ఇందులో భాగంగా ప్రతి వలంటీర్ పరిధిలో ఉన్న అన్ని గృహాలను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధి వివరించాలని అధికారులు సూచించారు. అదేవిధంగా గ్రామాల వారీగా ఎంత ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ).. ఎంతమందికి, ఏ మేరకు లబ్ధి జరిగిందని ప్రతి ఒక్కరికీ వివరాలు అందించనున్నారు. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా ఎంతెంత లబ్ధిపొందుతున్నారు.. ఏయే పథకాలు అమలవుతున్నాయనే వివరాలను చెప్పనున్నారు. అలాగే ఎవరికైనా ఏదైనా సంక్షేమ పథకం అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోనున్నారు. అదే విధంగా గ్రామంలోని పాఠశాలల్లో నాడు%--%నేడు ద్వారా వచ్చిన మార్పులు.. మారిన విద్యా వ్యవస్థ, వైద్య రంగంలో విలేజ్ క్లినిక్స్, ఆర్బీకేల వంటి వ్యవస్థతో పాటు వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులను వివరించనున్నారు. ఇక సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న పౌర సేవలు, దిశ యాప్, తదితర అంశాలన్నింటిపైనా ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నారు.

### ప్రతిరోజూ ఒక సచివాలయంలో..

ప్రతి మండలం, పట్టణాల్లోనూ ప్రతిరోజూ ఒక సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ ఈఓ, పట్టణ ప్రాంతాల్లో అడిషనల్ కమిషనర్ నోడల్ ఆఫీసర్‌గా ఉండనున్నారు. ఇందులో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటారు. ఆ తర్వాత వలంటీర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నుంచి జరిగిన మంచి వివరించనున్నారు. అంతకుముందు అభివృద్ధి, సంక్షేమం.. ప్రస్తుతం ఎలా ఉంది, ఎంత మంచి జరిగిందన్న విషయంపై ప్రతి ఇంటికీ తీసుకెళ్లనున్నారు.

### డోర్ టు డోర్ క్యాంపెయిన్

సీఎం జగన్ హయాంలో 4.93 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. చంద్రబాబు పాలనలో తలసరి ఆదాయంలో 17వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు 9వ స్థానంలో ఉన్నామన్నారు. అలాగే 2019లో ఏపీ జీఎస్‌డీపీ 22వ స్థానం కాగా.. 2021-22లో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. వ్యవసాయంలో అంతకుముందు 27వ స్థానం ఉండగా.. ప్రస్తుతం ఏపీలో 8శాతం వృద్ధిరేటుతో 6వ స్థానం, తలసరి ఆదాయంలో 9వ స్థానంలో ఉన్నామన్నారు. కులమతాలకు అతీతంగా పారదర్శక పాలన సీఎం జగన్ అందిస్తున్నారు. డోర్‌టు డోర్ క్యాంపెయిన్ మొదలు పెడతామని సజ్జల పేర్కొన్నారు.

ప్రజాప్రశ్న
గురువారం 9 నవంబర్ 2023





## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి..!!

▸▸ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కుక్కమల్లి రవి మాదిగ..!!

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలిమండలం వజ్జవారిపాలెం గ్రామంలో మాదిగ ల విశ్వరూప మహాసభ కరపత్రాలు బుధవారం సూళ్లూరుపేట ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కుక్కమల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. 2023 నవంబర్ 11తేదిన మాదిగల విశ్వరూప మహాసభ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు ఎస్సీ వర్గీకరణ కోసం 29 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేయడం జరిగిం దని పేర్కొన్నారు. పై కార్యక్రమానికి సూళ్లూరుపేట లోనీ ఆరు మండలలోని ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కొక్కరు చొప్పున బయలుదేరి విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి. పెంచలయ్య మాదిగ,మనో హర్ మాదిగ,చేజర్ల మస్తానయ్య మాదిగ,మాధవ య్య మాదిగ,నాయుడుపేట మండల ఎం.ఎస్.పి కో ఇంచార్జ్ కొండాపురం వెంకటరమణయ్య మాది గ,విద్యార్థి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనంతయ్యసస్పెన్షన్

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చిల్లమానుచేను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనంతయ్య సస్పెన్స్ వేటు పడింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి క్రమశిక్షణను నూరిపోయాల్సి ప్రిన్సిపాల్ పై క్రమశిక్షణ చర్యల కింద సస్పెన్షన్ వేటు వేసిన సంఘటన మండల పరిధిలోని చిల్లమానుచేను గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. చిల్లమాను చేను గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్గా పనిచేస్తున్న అనంతయ్యను క్రమ శిక్షణా చర్యల కింద సస్పెన్షన్ చేస్తూ గురుకులాల కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం గురుకుల పాఠశాలను గురుకులాల రీజనల్ డిప్యూటీ కార్యదర్శి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సమయంలో ప్రిన్సిపాల్ రూమ్లో పొగతాగడంతో పాటు సిగిరెట్ ముక్కలు ఉన్నాయని క్రమశిక్షణ తప్పి విద్యార్థుల విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. అలాగే. సిబ్బందికి కోటర్స్ కేటాయించి చార్జస్ కట్టేసి ప్రభుత్వానికి జమ చేయాల్సిన ప్రిన్సిపాల్ అలా చేయలేదని ఆర్థిక లావాదేవిలు, విద్యార్థుల రికార్డులు సరిగా లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరించారన్న కారణంతో మంగళవారం ప్రిన్సిపాల్ అనంతయ్యను సస్పెన్షన్ చేస్తూ గురుకులాల రీజనల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలు తాళపత్ర గ్రంథాలు

▸▸ టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మన పూర్వీకులు మనకు అందించిన అపురూప విజ్ఞాన భాండాగారాలైన తాళపత్ర గ్రంథాలను డిజిటైజ్ చేసి భావితరాలకు అందించాలని టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి చెప్పారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అధికారులకు ఆయన సూచించారు. మ్యాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రగతిపై బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో తమ కార్యాలయంలో ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, సాహిత్య, శాస్త్ర, సాంకేతిక తదితర అనేక అంశాలపై మన పూర్వీకులు తాళపత్ర గ్రంథాలలో లిఖించారని అన్నారు. చాల సంవత్సరాల క్రితం టీటీడీ విలువైన తాళపత్ర గ్రంథాలను ఎస్వీ ప్రాచ్య పరిశోధన సంస్థ (ఓఆర్ఐ) కి ఇచ్చినట్లు తెలిపారు. మ్యాను స్క్రిప్ట్స్ ప్రాజెక్టు ద్వారా అనేక విలువైన తాళపత్ర గ్రంథాలను డిజిటైజ్ చేయడానికి ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం పరస్పర సహకారంతో పని చేయాలన్నారు. ఇందుకు అవసరమైన స్కానర్లను టీటీడీ సమకురుస్తుందన్నారు. ఓఆర్ఐ నుండి వచ్చిన తాళపత్ర గ్రంథాలను డిజిటలైజ్ చేసిన తరువాత తాళపత్రాలను మరియు డిజిటలైజ్ కాపీలను తిరిగి వారికి అందిస్తామన్నారు. డిజిటలైజ్ చేసిన సమాచారాన్ని టీటీడీ పుస్తక రూపంలో ముద్రించి పాఠకులకు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీయూనివర్శిటీ విసి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టుకు తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. శఈ సమావేశంలో జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం విసి ఆచార్య రాణి సదాశివమూర్తి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం, ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెండేళ్ల వ్యవధిలో 2,030 గుండె శస్త్రచికిత్సలు

▸▸ ఎనిమిది మందికి గుండె మార్పిడి

▸▸ శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో మెరుగైన వైద్యసేవలు

▸▸ సమావేశంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి

**తిరుపతి, ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో వైద్యులు రెండేళ్ల వ్యవధిలో రికార్డు సంఖ్యలో 2,030 గుండె శస్త్ర చికిత్సలు పూర్తి చేశారని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. అదేవిధంగా, ఎనిమిది మందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయగా ఏడు విజయవంతం అయ్యాయని, వీరు ఆరోగ్యంగా జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో బుధవారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్లో చిన్నపిల్లల కోసం ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి 2021 అక్టోబరులో ఈ ఆసుపత్రిని ప్రారంభించారని తెలిపారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది వైద్య బృందం, నర్సుల బృందం కలిసి ఎంతో అంకితభావంతో రోగులకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. శస్త్రచికిత్సల్లో 95 శాతం సక్సెస్ రేట్ ఉందని వెల్లడించారు. సేవలకు గుర్తింపుగా ఇటీవల ఆంధ్రప్రదేశ్లో ఉత్తమ ఆసుపత్రిగా అవార్డు కూడా లభించిందన్నారు. ఆరోగ్యశ్రీతో పాటు కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీమ్ కింద ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రోజుల వయసుగల పిల్లల నుంచి పెద్దల వరకు సంక్లిష్టమైన గుండె సమస్యలకు నిపుణులైన వైద్య బృందంతో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ ఖర్చుతోకూడిన హైరిస్క్ ఆపరేషన్లకు కూడా సీఎం రిలీఫ్ ఫండ్, ఎస్వీ ప్రాణదాన ట్రస్టు కింద పేదలకు ఉచితంగా గుండెవైద్యం అందిస్తున్నామన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా నరం ద్వారా కవాటాలు మార్చడం, ధమనుల శస్త్రచికిత్సలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో 350 పడకలతో సూపర్ స్పెషాలిటీ చిన్నపిల్లల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కానుందని, ఇక్కడ కిడ్నీ, మెదడు, బోన్మ్యారో తదితర చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని విభాగాలకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని వివరించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గణపతి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైద్య బృందంతో పాటు నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో సేవలు అందిస్తుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. టీటీడీ సహకారంతో అవసరమైన పేద రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో అవయవ మార్పిడిపై అవగాహన పెరగాలని, అవయవ మార్పిడికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

### గుండె మార్పిడి రోగుల డిశ్చార్జి

ఈ సందర్భంగా గుండె మార్పిడి చేసుకున్న కర్నూలుకు చెందిన కోటేశ్వరరెడ్డి(32), గుంటూరుకు చెందిన సుమతి(31), కైకలూరుకు చెందిన కరుణాకర్(39)తో ఈవో మాట్లాడారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుమతి, కరుణాకర్ను డిశ్చార్జి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈవో సదా భార్గవి, ఆర్ఎంవో డాక్టర్ భరత్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సౌమ్య కస్తూరి, డాక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

